www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 10 జూన్ 2025
5
అన్నమయ్య

త్వరలో అందుబాటులోకి ఆటోనగర్ : ఎమ్మెల్యే

ఆటో నగర్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మదనపల్లి: మండలంలోని వలసపల్లి పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఆటోనగర్ త్వరలో అందుబాటులోకి రానుందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆటోనగర్‌లో నిర్మాణ స్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆటోనగర్ ప్రాజెక్ట్ 33 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవు తుందని పేర్కొన్నారు. ఈ ఆటోనగర్‌లో ప్రధానంగా వేలిక నులు చేసే కార్మికులు, చిన్న తరహా పరిశ్రమలతో జీవనం సాగించే వారు నివాసం ఉండేలా చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. పేద ప్రజలు, కార్మికులకు ఉపాధి కల్పన దృష్ట్యా ఈ ప్రాంతం ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. ఆటోనగర్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తున్నామని వెల్లడిం చారు. ప్రారంభోత్సవం ఎంతో గౌరవప్రదంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

విశాఖ 'ఉక్కు' కార్మికుల తొలగింపు దారుణం

- నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విశాఖ ఉక్కు పరిశ్రమ అమ్మడానికి తొలి దశలో 5,400 మంది కార్మికులకు నోటీస్ ఇచ్చి పంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు తెలిపారు. సోమవారం సిఐటియు ఇతర కార్మిక సంఘాల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న కార్మికుల సమ్మెకు సంఘీభావం నిరసన నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కేంద్రంలో మున్సిపల్, విద్యుత్ గ్రామ పంచాయతీ కార్మికులు మద్దతు తెలిపారు. సందర్భంగా అయన మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రాన్ని అడ్డుగోలుగా విభజిస్తోందని పేర్కొన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, పోలవరం నిధులు, రాజధాని నిర్మాణం నిధులు కేటాయంచడంలో పూర్తిగా విఫలమైందదన్నారు. పైగా ఆంధ్రప్రదేశ్‌కు తలామానికంగా ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేసి అతి తక్కువ ధరకు విక్రయిస్తోందన్నారు. కమీషన్ల కోసం రూ.35 వేల కోట్లు సొమ్ము చేసుకోవడానికి బిజెపి అడ్డగోలుగా వ్యవహరిస్తూ ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్టని టిడిపి, జనసేన, వైసిపి మోడీకి మద్దతు పలుకుతూ అమ్మడానికి సిద్ధపడ్డారని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్‌లో ఉన్న కార్మికులు, ఉద్యోగుల ఉద్యోగ భద్రత, కుటుంబ జీవనం గురించి ఏ మాత్రం ఆలోచన చేయలేదని తెలిపారు. మోడీ కేసులకు భయపడి విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మడానికి సిద్ధపడి అమరావతి నిర్మాణం, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి, రాయలసీమకు నిధులు, రైల్వే జోన్, వైద్య కళాశాలకు నిధులు ఇవ్వకుండా చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం రాష్ట్రాల నుంచి వచ్చే డిఎస్‌టి డబ్బులు కూడా ఇవ్వ కుండా మొత్తం ప్రయివేట్ పెట్టుబడిదారులకు అందిస్తున్నారని తెలిపారు. రైతు రుణమాఫీ చేస్తున్నామని చెప్పుతూ ప్రజల మీద భారలు మోపుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని తొక్కే విధంగా మోడీ అడుగులేస్తుంటే ప్రశ్నించకుండా మౌనం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. నిధులు రాబట్టకుండా ఆప్కాస్ రద్దుకు ఉత్త ర్వులు ఇవ్వడం, పనిగంటలు పెంచడం, జీతాలు పెంచకపోవడం వంటివి చేస్తు న్నారని వాపోయారు. కనీసం విభజన హామీ అయిన కడప ఉక్కు నిర్మాణం చేపట్టి తొలగించిన కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సిఐటియు కార్యకర్తలు తిరుపాల్, చెన్నయ్య, నరసింహులు, ఓబులేసు కాంతారావు అశోక్, రమణ, మంగమ్మ, నాగమ్మ శాంతమ్మ పాల్గొన్నారు.

రాయచోటి : పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు

రైల్వేకోడూరు: విశాఖ స్టీల్ ప్లాంట్లో తొలగించిన కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రయివేటీకరించేందుకు, కుట్రలో భాగంగా తక్షణం తొలగించిన కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలని ప్రయివేటీకరణ ఆపాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపిఎండిసి పోరాట కమిటీ జెఎసి కన్వీనర్ ఆర్.వెంకటేష్, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు, నాయకులు యానాదయ్య, పెంచలయ్య, లక్ష్మీకర్, బలరాం, సుబ్రమణ్యం, ఃసుబ్బరాయుడు, మురళి, చంగల్ రాయుడు, సుమలత, లతీఫ్, విష్ణు, రమణ, చలపతి, రామయ్య పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో అన్యాయంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయం ఆవరణంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులకు మద్దతుగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయ కులు పందికాళ్ళ మణి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి.రమణ, ప్రసాద్, ఓబయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు షాదక్ భాషా, రాజా, మల్లారపు గురవయ్య, సురేష్. రమణ, కార్మికులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : నిరసనలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

రాజంపేట : నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

విద్యార్థుల భవిష్యత్తుకు షైనింగ్‌స్టార్స్ అవార్డులు

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి - రాయచోటి

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు షైనింగ్ స్టార్స్ అవార్డులు దోహదం చేస్తాయని కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవాలని పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జిల్లా యంత్రాంగం, విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పదవ తరగతి, 12వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు 'షైనింగ్ స్టార్స్- 2025' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీరందరూ భావాలను పంచుకుంటున్నప్పుడు తనకు సంతోషంగా అనిపించిందని చెప్పారు. జిల్లాలో పదవ తరగతి, 12వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి షైనింగ్ స్టార్స్‌గా అత్యుత్తమ ప్రతిభ కలిగిన పిల్లలుగా ప్రభుత్వంచే గుర్తింపు పొంది జీవితంలో మరొక స్థాయికి ఎదగాలని ఆయన ఆకాక్షించారు. అనంతరం అన్నమయ్య జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 185 మంది 10వ తరగతి విద్యార్థులకు, అత్యుత్తమ మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన 36 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 20వేలు నగదు, మెడల్, ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్, ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. షైనింగ్ స్టార్ అవార్డు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో తమ మనోభావాలను పంచుకొని ప్రతిభ గలిగిన విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సహించడం తోపాటు, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిపై తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి రవి, డిఇఒ సుబ్రహ్మణ్యం, కళాశాల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల లెక్చరర్లు, ఉపాధ్యాయులు, ఎంఇఒలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవార్డులు పొందిన విద్యార్థులతో కలెక్టర్ శ్రీధర్

ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ : మంత్రి

సిఎం విసిలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - రాయచోటి

స్వర్ణాంధ్ర -2047 ద్వారా ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సిఎం చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా స్వర్ణాంధ్ర-2047, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి కలెక్టరేట్ నుంచి మంత్రి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. విసి అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో రాబోయే 4 సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి చేయాలి, అభివృద్ధి సంక్షేమమే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రజలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ఒక విజన్ డాక్యుమెంట్ చేశారని చెప్పారు. ఈ యాక్షన్ ప్లాన్ ద్వారా రాష్ట్రం-2047కు అభివృద్ధి పథంలో వెళ్లే విధంగా ఇప్పటి నుంచే ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజ కవర్గంలో ఎమ్మెల్యే ఆఫీసుకు రూ.10 లక్షలు కేటాయించారని చెప్పారు. నియోజ కవర్గాల అభివృద్ధికి సంబంధించి ఎంఎస్ఎంఇ ప్రాజెక్టులు, అక్కడ ఏ వనరులు ఉన్నాయి, ఏ విధమైన అభివృద్ధి చేయాలి, అక్కడ విద్యావంతులకు ఉపాధి అవకా శాలు ఎలా కల్పించాలి తదితర విషయాల గురించి ముఖ్యమంత్రి కులభూషంగా వివరించారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రాయలసీమలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. గోదావరి నీరు మలకచర్ల వరకు తీసుకొచ్చి హంద్రీనీవా గాలేరు నగరి ఏవైతే పూర్తయ్యాయో వాటికి నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సిఎం లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా స్వర్ణాంధ్ర 2047, డాక్యుమెంట్ వంద శాతం అమలయ్యేందుకు జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. **మదనపల్లె:** సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విసిలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మండలాల్లో ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులతో కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సబ్ కలెక్టర్ వై.మేఘస్వరూఫ్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

రూపానందరెడ్డి, శ్రీధర్‌ను సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

డిగ్రీ కళాశాలకు ఆటో వితరణ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ఎలక్ట్రికల్ ఆటోను విద్యార్థుల కోసం బహుకరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ప్రిన్సిపల్, విద్యార్థుల విన్నపం మేరకు కళాశాలకు ఆటోను సోమవారం అందజేశారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మా కళాశాలకు ఎలక్ట్రికల్ ఆటో ఇవ్వడం చాలా సంతోషం అని గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థినీలకు ఈ వాహనం ఎంతో ఉపయోగకరమని ఈ వాహనం ఏర్పాటు చేసిన కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే ఆరవ శ్రీదర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలకు ఎలక్ట్రికల్ ఆటో బహుకరించిన దాత ముక్కా రూపానందరెడ్డి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి ఏవిధమైన సహాయం కావాలన్న ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. తర్వాత కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులు భారీ గజమాలతో దుశ్శాలువాలతో రూపానందరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్, ముక్కా సాయి వికాస్‌రెడ్డి, ముక్కా సాయి విశాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బత్తిన వేణు గోపాల్‌రెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర, రవికుమార్ రాజు, రామరాజు, సుబ్బరామిరెడ్డి, తిరుపతి శేఖర్ కళాశాల అధ్యాపకులు జి.దయానందం డాక్టర్ ఎస్.సుబ్రమణ్య రాజు, డాక్టర్ జి.శివయ్య, మోషే, విశ్వనాథ్, రమణ, సురేంద్ర, పార్థసారథి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులు, వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-మదనపల్లె

పట్టణంలోని దేవత నగర్‌లోని చైతన్య సర్వీస్ సొసైటీలో బి.కొత్తకోటకు చెందిన గుంతూరు రామంజిరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన సతీమణి భువనేశ్వరీ, కుమార్తె మౌనిత చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభకార్యాలకు అనవసరపు ఖర్చులు తగ్గించి, సేవా కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. చైతన్య సర్వీస్ సొసైటీలో చిన్నారులు, వృద్ధులకు సౌకర్యాలు బేషుగ్గా ఉన్నాయని కితాబునిచ్చారు. చైతన్య సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ గుంతూరు రామాంజిరెడ్డి పుట్టినరోజు వేడుకలు తమ సంస్థలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. గుంతూరు కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మా సంస్థకు సహాయ, సహకారాలు అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

చిన్నారులు, వృద్ధులకు అన్నదానం చేస్తున్న దాతలు

మున్సిపల్ కార్మికుల సమ్మెను విరమింపజేయాలి

- సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు మూడు రోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మెను అధికారులు విరమింపజేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం సమ్మె శిబిరం వద్దకు వెళ్లి సిపిఎం, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటీయు) నాయకులు, ఎస్ఎఫ్ఐ తదితర సంఘాలు, సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు కూడా కావడం లేదని తెలిపారు. ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న జిఒలను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని చెప్పారు. కొత్తగా తీసుకున్న కార్మికులను అవుట్ సోర్సింగ్‌లోకి తీసుకోవాలని, ఆప్కాస్ కార్మికులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని పేర్కొన్నారు. కార్మికులను పర్మినెంట్ చెయాలని కోరారు. ఇంజినీరింగ్ కార్మికులకు జిఒ నెంబర్ 36 ప్రకారం రూ. 21,000, రూ. 24,500 జీతాలు చెల్లించాలని, షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 75,000 ఎక్స్ గ్రేషియో రూ. 7 లక్షలు, దహన సంస్కారాలకు రూ. 20,000 జిఒలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన, చనిపోయిన, అనారోగ్యం పాలైన వారి స్థానంలో వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఆప్కాస్ రద్దు చేస్తే ఉద్యోగాలు పర్మినెంట్ చేయ్యాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం, గ్రాట్యుటీ అమలు చేయాలని, చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని, కిట్లు , భద్రతా సౌకర్యాలు సకాలంలో అందించాలని కోరుతున్న కార్మికుల సమస్యలు న్యాయ సమ్మతమైనవని చెప్పారు. పాలకవర్గం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతుగా ప్రజలను కూడగట్టి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు రామకృష్ణ, రాజన్న, శ్రీరాములు, కృష్ణప్ప, శంకర్మ, తులసమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ, ఆఫ్రిద్, ఇంజనీరింగ్ శాఖ యూనియన్ నాయకులు రెడ్డప్ప, నాగరాజు, భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రత్నకుమార్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు, సిపిఎం నాయకులు

ర్యాంకు సాధించిన విద్యార్థికి తీపి తినిపిస్తున్న ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి

ఇఎపి సెట్ ఫలితాలలో 'శ్రీకృష్ణారెడ్డి' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-మదనపల్లె

ఈ నెల 8న విడుదలైన ఇఎపిసెట్ ఫలితాల్లో శ్రీ కృష్ణారెడ్డి సిద్దార్థ జూనియం కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ ఎన్.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రాముఖ్యమైన ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ర్యాంకుల సాధించిన వారిలో వారిలోఏ. వెంకట సాయి దీపక్ 1777 ర్యాంకు,కె. సాయి సుదిక్ష 3185 ర్యాంకు, యస్. స్పందన 3341 ర్యాంకు,ఆర్. జాహ్నవి 7758 ర్యాంకు, బి. హర్షిత 8138వ ర్యాంకు, డి. మేఘనా 1178వ ర్యాంక్, ఎస్. కావ్య సూరి 12862వ ర్యాంకు,ఎస్ . రెడ్డి తేజస్వి చౌదరి 13752 వ ర్యాంకు ం సాధించి పట్టణంలో అత్యంత ప్రతిభ చూపారన్నారు. ఈ అద్భుత ఫలితాలపై కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

మెరిసిన శ్రీవికాస్ కళాశాల విద్యార్థులు

ఎపి ప్రభుత్వం విడుదల చేసిన ఇఎపిసెట్ -2025 ఫలితాల్లో శ్రీ వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు.ఈ సందర్భంగా సోమవారం కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ ఇ.శివశంకర్ మాట్లాడుతూ ఇఎపిసెట్ ఇంజినీరింగ్ విభాగంలో ఎం.సుష్మలత 4వేలు, సోపియా 6వేలు ర్యాంకు సాధించారన్నారు. ఎస్.రెడ్డి చేతన, ఎస్.మొహమ్మద్, సాదిక్, పి.అమ్మాజాన్, పి.శశాంకి. అనుష్క, వనజ, స్వప్న, కె.చంద్రకళ, ఎస్.కీర్తన, ఎస్.రెడ్డి హర్షిత్, టి.కీర్తన, హెచ్.స్పందన 8 వేలు ఆపై ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. కళాశాల ఏర్పాటు చేసిన తొలి ఏడాదిలోనే ఇంటర్మీడియట్, ఇఎపిసెట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన చేస్తూ విద్యార్థుల ప్రగతికి ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ వికాస్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించాలనుకునే తల్లిదండ్రులు 9059313830,9441820067లలో లేదా కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని డిఎస్‌పి మహేంద్ర హెచ్చరించారు. సోమవారం స్థానిక తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఇటీవల కాలంలో పలువురు చిన్న సంఘటనలకు సైతం రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టి జన జీవనాన్ని స్తంబింపచేయడం పరిపాటిగా మారిందన్నారు. ఇది సరైన పద్దతి కాదని హితువు పలికారు. ఆదివారం మదనపల్లె రూరల్ మండలంలోని తురకపల్లె సమీపంలో కొందరు ఆవులను, లేగ దూడలను అక్రమంగా కట్టేశారని తెలియడంతో సకాలంలో పోలీస్ శాఖ స్పందించిందని గుర్తు చేశారు. తమ సిబ్బంది అక్కడికి వెళ్లి అక్రమంగా ఉన్న జెర్సీ ఆవులు, లేగ దూడలను మొత్తం 11 ఆవులను స్థానిక బసినికొండలోని గోసంరక్షణకు శాలకు తరలించమన్నారు. పంచాయతీ అధికారులను ఈ విషయమై విచారించాలని సూచించామని చెప్పారు. పోలీసులు సైతం కేసు నమోదు చేసి సమగ్ర విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సూచించారు. సకాలంలో పోలీసులు స్పందించి చర్యలు చేపట్టినప్పటికీ కొందరు అనవసరంగా రోడ్లెక్కి ధర్నాలు నిరసనలు తెలపడం చట్ట వ్యతిరేకమన్నారు. ఎవరైనా సరే పోలీసుల అనుమతి లేకుండా రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు తెలియజేసినా, ప్రజల ప్రశాంతతకు భంగం వాటిల్లేలా ప్రవర్తించినా కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రాత్రి 10:30 గంటల లోపే హోటళ్లు, దుకాణాలు మూసివేయాలని సూచించారు. 10:30 గంటల తర్వాత ఎలాంటి అనుమతి లేదన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించే చేతుల్లోకి తీసుకుంటే కటడిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి హెచ్చరించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

యుఇఇయు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రాయచోటి: యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర11వ మహాసభ ఈ నెల 14,15 తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్నట్లు యూని యన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.వి.రమణ తెలిపారు. సోమవారం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణంలో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల పరి రక్షణ, ఉద్యోగులు, కార్మికుల హక్కుల రక్షణ కోసం యూనియన్ పోరాడు తుందని తెలిపారు. 1989లో యూనియన్ ఆవిర్భావం నుంచి విద్యుత్ సంస్థ లోని పర్మెంటు ఉద్యోగుల సమస్యలపై కృషి చేశామని చెప్పారు. 2007లో అనేక పోరాటాలు చేసి 7200 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయ డంలో, గ్రామ ఎలక్ట్రిసిటీ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయడంలో సిఐటియు పాత్ర కీలకంగా ఉందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు అనేక చట్టబద్ధమైన హక్కులను సాధించామని వెల్లడించారు. వినియోగదారుల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా ప్రభుత్వ రంగంలోనే విద్యుత్ సంస్థను కొనసాగించాలని పోరాటాలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంస్థకు, ఉద్యోగుల భవిష్యత్తుకు, నష్టదాయకమైన విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలు, పెరుగుతున్న ఉద్యోగుల సమస్యలు పెండింగ్ డిఎలు, పిఆర్‌సి కమిటీ, కారుణ్య నియామకాలు, ఇపిఎఫ్, హైయర్ పెన్షన్ కన్వర్షన్స్, మెడికల్ పాలసీ, జెఎల్‌ఎం గ్రేడ్-2, దీర్ఘకాలిక సమస్యలపై, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులర్ విధానం పైన మహాసభలో తీర్మానాలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో యూ ఇసిడబ్ల్యుయూ డిస్కం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, డిస్కమ్ నాయకులు శ్రీనివాసులు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ బాషా, నాగ భూషణం, పురుషోత్తంరెడ్డి, చిన్న కృష్ణ, ముస్త్రక్ అహమ్మద్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేష్ గౌడ్, గజేందర్ నాయుడు పాల్గొన్నారు.

పాడి రైతులకు దాణా పంపిణీ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి: పాడి రైతులు 50 శాతం సబ్సిడీ ద్వారా అందించే దాణాను పాడి రైతుల సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ మాలకొండయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి పశు వైద్యశాలలో పాడి రైతులకు పశువుల దాణాను కుర్నూతల, పందిళ్ళపల్లి గ్రామాల పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో పాడి పశువులను పిడుగుపాటుకు గురికాకుండా కొట్టాలలో కట్టి ఉంచాలని తెలిపారు. ప్రమాదాలకు గురికాగుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు 5 టన్నుల చప్పున మొత్తం 50 టన్నుల పశువుల దాణా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సహాయ సంచాలకులు డాక్టర్ బి.బెనర్జీ, రాయచోటి సహాయ సంచాలకులు డాక్టర్ శివారెడ్డి, పందిల్లపల్లి క్లస్టర్ ఇన్‌ఛార్జి మూగి వెంకటరమణ, పందిల్లంల్ల పశువైద్యాధికారి డాక్టర్ ఎం.మహేష్, మండల టిడిపి నాయకులు మదన్మోహన్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు దాణా పంపిణీ చేస్తున్న డాక్టర్ మాలకొండయ్య

చమర్తిని సన్మానిస్తున్న బలిజ సంఘం నాయకులు

టిడిపి బలోపేతానికి నిరంతరం కృషి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి వెంటే తాము ఉంటామని, టిడిపి గెలుపు కోసం, పార్టీ ప్రతిష్టత కోసం కృషి చేస్తామని బలిజ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం టిడిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన బలిజల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపిలో బలిజలకు సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. సామాన్య కార్యకర్తలకు మంచి పదవులు ఇస్తూ గౌరవప్రదమైన హోదా కల్పిస్తున్నారన్నారు. చమర్తి మాట్లాడుతూ బలిజ సామాజికవర్గంకు తెలుగుదేశం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. అనేకమంది నాయకులకు ఉన్నత పదవులను కట్టబెట్టిందని, భవిష్యత్తులో కూడా వారి గౌరవం ఏమాత్రం తగ్గకుండా చూసుకునే బాధ్యత టిడిపిలో ప్రతి నాయకునిపై ఉందన్నారు. తాము కూడా ఎల్లప్పుడు సామాజిక వర్గానికి సముచిత గౌరవం ఇస్తూనే ప్రతి కార్యకర్త, నాయకునికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, కె.ఎస్.నరసింహ, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రమౌళి, గంప శివ, చంగల్ రాయుడు, కొండ శీను, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య, ఎం.ఎల్.నర్సయ్య, చంగల్ రావు, శ్రీనివాసులు, ప్రభాకర్, నరసింహ, మోహన్, చంద్రమోహన్, వెంకటస్వామి, హరినాథ్, కె.ఎస్.నరసింహులు, రంగయ్య, చంద్రశేఖర్, పశుపతి, గిరిధర్, నరసింహారావు, సుధాకర్, వరదయ్య కదిరయ్య పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న శ్రీహరి

ఎన్ఆర్ఐ శ్రీహరి నాయుడుకు సన్మానం

ప్రజాశక్తి- సుండుపల్లె

లోపాల ఏకిరి కువైట్ అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన ఎన్ఆర్ఐ కొండమర్రి శ్రీహరి నాయుడును కువైట్ లోని హవల్లీ ప్రాంతంలో నివసిస్తున్న శ్రీ కంచన రెడ్డిశేఖర్ నివాసం వద్ద పాల ఏకిరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులు, బంధుమిత్రలు, స్నేహితులు, ప్రసావాంధ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సదర్భంగా సన్మానగ్రహీత మాట్లాడుతూ శ్రీహరి మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన గురుగింజకుంట శివప్రసాద్ నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పాలఏకిరి సంఘం పెద్దలకు, సోదరీసోదరులకు, స్నేహితులకు బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సహాయ సహకారాలతో శక్తివంచన లేకుండా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో గల్ఫ్ జనసేన కన్వీనర్ కంచన శ్రీకాంత్, కువైట్ టిడిపి అధ్యక్షులు మద్దిన ఈశ్వర్ నాయుడు, కంచన రెడ్డిశేఖర్,గురుమూర్తినాయడు, రమేష్ నాయుడు, శివశంకర్ నాయుడు, సురేంద్ర నాయుడు, లతేశ నాయుడు డాన్స్ మాస్టర్ వేణు, మధు నాయుడు, నగేష్, సహదేవ, కుంపటి నాగరాజ, ఎంఆర్‌పిఎస్ వరప్రసాద్, పెద్దబలిజపల్లిరాజా, జిలాన్, ప్రసాద్, పాల్గొన్నారు

డాక్టర్ సుబ్బారెడ్డికి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక పదవి

ప్రజాశక్తి - మదనపల్లె

గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో ఈ నెల 7, 8వ తేదీలలో నిర్వహించిన ఫెడరేషన్ ఆఫ్ ప్రయివేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఇండియా ఆల్ ఇండియా జనరల్ బాడీ సమావేశంలో, మదనపల్లికి చెందిన డాక్టర్ ఎ.వి. సుబ్బారెడ్డి కినేషనల్ ఆర్గనైజేషనల్ జనరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నిక ద్వారా మదనపల్లికు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. తన మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన దేశవ్యాప్తంగా ఉన్న ప్రయివేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ యజమానులు, డాక్టర్లు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల అసోసియేషన్లకు, నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ హెచ్.ఎం.ప్రసన్నకు, జనరల్ సెక్రటరీ అన్వర్ ఎం.ఆలీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ విశ్వాసాన్ని నిలబెట్టుకొని, అసోసియేషన్ అభివృద్ధికి, డాక్టర్ల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. వైద్య రంగం దేశవ్యాప్తంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న వేళ, వాటి పరిష్కారానికి అన్ని రాష్ట్రాల డాక్టర్లను సంఘటితం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు పని చేస్తానని తెలిపారు. మదనపల్లి ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ ఎల్. వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రశాంత్ గుప్తా, డాక్టర్ సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలియ జేశారు.

IN THE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE :: PILER

A.S. No. 13 OF 2019

Kambham Bhaskar Reddy and another. ...Petitioner/Appellant

Vs

B. Hasini and others. ...Respondent

To,
(R1) 1. Smt B. Hasini, W/o Thimma Reddy, D/o B. Satyanarayana Reddy, R/o Hebbal, Bangalore village, post and Mandal
(R5) 2. N. Anitha, D/O N. Ananda Reddy.
(R6) 3. N. Suchitha, D/o N. Ananda Reddy
Respondents 5 and 6 are residents of Opp to Mosque Near A.P Transco, Kalikiri Town and Mandal
(R8) 4. C. Ramesh Kumar Reddy, S/o C. Venkat ramana Reddy R/o Gandaboyanipalle Village and post, Vayalpad Mandal.

APPEAL SUMMONS

Please take summon that the Appellants filed the above appeal against the Decree and judgement passed in O.S. No 190/2009 on the file of Junior Civil Judges Court, Vayalpad and the Honble Court was pleased to order summons to you, to appear before this Honble Court on 19-06-2025 at 10-30 A.M through the Counsel or in person and file your objections if any, failing which the Appeal will be decided ex- parte.

//By Order of the Court//

M. CHANDRA KUMAR REDDY B.Com.,L.L.B.,
Advocate for the appellants

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు

ప్రభుత్వరంగ సంస్థ యూనియన్ బ్యాంక్ చే ప్రాయోజితం
తరిగొండ శాఖ, అన్నమయ్య జిల్లా. ఫోన్: 8886644088

బంగారు నగల వేలము ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ దిగువ కనబరచిన వ్యక్తి మా బ్యాంకు నందు 17.11.2023న నగలు తాకట్టు పెట్టి తీసుకొన్న వ్యవసాయ వ్యవసాయేతర రుణములు గడువుతీరిననూ చెల్లించలేదు. సదరు వ్యక్తి అనేక పర్యాయములు నోటీసులు పంపినను రుణం చెల్లించనందున వారి బకాయిలను వసూలు చేయుటకు బ్యాంకు వారి నిబంధనలను అనుసరించి వారి యొక్క బంగారు నగలు వేలం వేయుటకు నిర్ణయించడమైనది. సదరు వ్యక్తి 17.11.2024లోపు రుణమును పూర్తిగా చెల్లించవలెను. లేదా రెన్యూవల్ చేసుకోవలెను లేనిచో సదరు వ్యక్తి బంగారు నగలను మా బ్యాంక్ ఆవరణంలో బహిరంగంగా 26.06.2025వ తేదీ సాయంత్రం 3 గంటలకు వేలం వేయబడును. వేలం తరువాత కూడా బాకీ మిగిలియున్న యెడల అటువంటి ఖాతా దారుల నుండి కోర్టు ద్వారా వసూలు చేయబడునని తెలియజేయడమైనది.
షరతులు: 1. నోటీసులు చేరని వారు ఇదే ఆఖరి నోటీసుగా భావించవలెను. 2. వేలం షరతులకు బ్యాంకు వారిని సంప్రదించగలరు.

వ.నెం.	అకౌంట్ లోన్ నెం.	అప్పుదారుని పేరు తండ్రి/భర్తపేరు, చిరునామా	బంగారు నగలు (గ్రా/లలో)	తీసుకున్న రుణం రూపాయలలో
1	50061639169	సయ్యద్ ఇర్ఫాన్ అలి, S/o సయ్యద్ అలి అన్వర్ బాష. 4-400-బి-2, ఆంజనేయ స్వామి స్ట్రీట్, మదనపల్లి.	15.8 గ్రా॥	60,000/-
2	ఇతర లోను AATL 50038832853	”		1,00,000/-

వేలం తేది : 26-06-2025 సం/- బ్రాంచ్ మేనేజర్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్

రాజంపేట : యోగాసనాలు చేస్తున్న కలెక్టర్, సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, సకల రోగాల నివారణకు యోగా మంచి మార్గమని కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలియజేశారు. సోమవారం కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో బోయనపల్లి లోని అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద యోగాంధ్ర కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో యోగా ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరిని యోగా వైపు నడిపించి ఆరోగ్యవంతులుగా చేయాలన్న గొప్ప కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అందుకే ప్రజలు, నాయకులే కాకుండా అధికారులతో కూడా రాష్ట్రం మొత్తం అన్ని గ్రామ సచివాలయాల్లోనూ, కార్యాలయాల్లోనూ యోగాసనాలు వేయిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి, ఎఎస్‌పి మనోజ్ రామనాథ్ హెగ్డే, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు సత్యనారాయణ, వెంకటరత్నం, పిఆర్, ఆర్‌అండ్‌బి విద్యుత్ శాఖ ఎస్ఈలు దయాకర్‌రెడ్డి, సహదేవరెడ్డి, డిఎంహెచ్ఓ ఉషశ్రీ, పశుసంవర్ధక శాఖ అధికారి గురుప్రకాష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, మండల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు. **రామాపురం :** ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం వల్ల మానసికంగా ప్రశాంతంగా ఉంటూ పనిపై ఏకాగ్రత సడలకుండా శారీరకంగా దృఢంగా ఉండవచ్చునని మండల ప్రత్యేక అధికారి విశ్వనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో ఎంపిడిఒ జాషువా, తహశీల్దార్ రామాంజులు ఆధ్వర్యంలో యోగా మాస్టర్ల సారథ్యంలో యోగాసానాలు వేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పట్నాయక్, ఉపాధి ఎపిఒ పెంచలయ్య, వెలుగు ఎపిఎం దేవయాని పాల్గొన్నారు. **వీరబల్లి :** యోగా ప్రతి ఒక్కరికి దినచర్యలో ఒక భాగం కావాలని మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో యోగాసనాలు వేశారు. వీరబల్లి బస్టాండ్ రోడ్ నుంచి ఉన్నత పాఠశాల మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్‌తో పాటు తహశీల్దార్ వెంకటేష్, ఎంపిడిఒ నూర్జహాన్, ఇఒపిఆర్‌డి రామచంద్రారెడ్డి, మెడికల్ ఆఫీసర్ మనీష, ఎపిఒ చంద్రశేఖర్, కూటమి నాయకులు పాల్గొన్నారు. **గాలివీడు:** స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో యోగాసనాలు వేశారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా నిర్వహించి అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో తహశీల్దార్ జె.భాగ్యలత, ఎంఇఒలు నాగరాజు, శ్రీనివాసులు, ఆర్‌వి బాలాజీ, జెవివి మండల అధ్యక్షులు కానాల శివారెడ్డి, మానవత సంస్థ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ఎంపిడిఒ సిప్ జోహార్ బాబు అభినందనలు తెలిపారు. **కలకడ:** ఆసనాలతోనే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని ఎంపిడిఒ అబ్దుల్ రహీం, తహశీల్దార్ ఫతేఖుమార్ పేర్కొన్నారు. మండలంలోని బాటవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు)లో రెవెన్యూ, వైద్య, ఎంపిడిఒ కార్యాలయాల సిబ్బంది, అంగన్వాడీల మూకుమ్మడిగా ఆసనాలు నిర్వహించారు. **బి.కొత్తకోట:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు వైద్య సిబ్బంది యోగాసనాలు నిర్వహించారు. **నిమ్మనపల్లె :** యోగాను మనిషి జీవితంలో భాగం చేసుకోవాలని ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ అమర్నాథ్ అన్నారు. జడ్పీ హైస్కూల్ (తెలుగు) క్రీడా మైదానంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు సిబ్బందితో ప్రజలతో కలిసి మండల స్థాయి యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వెంకటేష్, డాక్టర్ ప్రత్యూష, ఎంఇఒలు పద్మావతి, నారాయణ, హెచ్ఎం అంజాద్ అలీఖాన్, పిఈటిలు భద్రయ్య, రమణప్ప, వెంకట గోపాల్ పాల్గొన్నారు. **కలికిరి:** యోగా తనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఎంపిడిఒ భానుమూర్తి రావు అన్నారు. మండలంలోని అన్ని శాఖల సిబ్బందితో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, వెలుగు సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ పాల్గొన్నారు. **నందలూరు :** ప్రతినిత్యం యోగా సాధన వల్ల ఆరోగ్యానికి రక్షణ చేకూరుతుందని ఎంపిడిఒ రాధాకృష్ణంరాజు పేర్కొన్నారు. శ్రీసౌమ్యనాథ ఆలయం ఆవరణంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. సౌమ్యనాథ స్వామి ఆలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారెడ్డి, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

ప్రజాశక్తి- కలకడ

ప్రభుత్వ రాయితీతో రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారిని లావణ్య తెలిపారు. మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ ఎర్రయ్యగారిపల్లెలో ఉన్న రైతు సేవ కేంద్రం, వ్యవసాయ కార్యాలయంలో సర్పంచ్ విశ్వనాథ నాయుడు, కలికిరి మార్కెటింగ్ యాడ్ డైరెక్టర్ ముబారక్ అలీబాషా ఆధ్వర్యంలో రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారని తెలిపారు. రైతులకు ప్రభుత్వం 40 శాతం రాయితీతో కె6, కెసిజిఎస్ రకాలు విత్తనాలను పంపిణీ చేశారన్నారు. వేరుశనగ విత్తనాలు కావలసిన రైతులు తమ తమ రైతు సేవా కేంద్రాల వద్ద భూమికి సంబంధించిన పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకొని వెళ్లి వేరుశనగ విత్తనాలను పొందాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ శ్రావణ్ కుమార్, ఆత్మ బిటిఎం అమృత కుమార్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారి చందన, టిడిపి మండల మైనార్టీ అధ్యక్షులు కరీముల్లా, బాషా, వై.వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేయటానికి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న వేరుశనగ విత్తన కాయలను మంగళవారం నుంచి పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు అధికంగా వేరుశనగ పంటను సాగు చేస్తారని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం 40 శాతం సబ్సిడీపై రైతులకు వేరుశనగ విత్తన కాయలను అందిస్తూ వస్తున్నారని తెలిపారు. మండలానికి కె-6 తెల్లరకం 305 క్వింటాళ్లు, నారాయణి ఎర్ర రకం 800 క్వింటాళ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. విత్తనాలను మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో పంపిణీకి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కె-6 30 కిలోల బస్తా రూ.1680, నారాయణి 30 కిలోల బస్తా రూ.1710 ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. **మదనపల్లె అర్బన్:** 2025 ఖరీఫ్ సీజన్‌కుగాను వేరుశనగ విత్తనపు కాయలు 40 శాతం సబ్సిడిపై మంగళవారం నుంచి రైతులకు పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ సంచాలకులు శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ విత్తనపు కాయలను కె6 రకం మదనపల్లి మండలానికి 1185 క్వింటాళ్ళు కేటాయించారని వివరించారు. 30 కిలోల బస్తాకు రూ.1,674 రైతులు చెల్లించాలని, ప్రభుత్వం బస్తాకు సబ్సిడీ రూ.1,116 చెల్లిస్తుందని వెల్లడించారు.

కలకడ : వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న అధికారులు

విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ప్రదానం

వాల్మీకిపురం : ప్రతిభ పురస్కారం అందుకుంటున్న పులి లోకిత

రాజంపేట : ప్రతిభ పురస్కారం అందుకుంటున్న నవ్యశ్రీ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన పట్టణంలోని జిల్లా పరిషత్ బలికోన్నత పాఠశాల ప్లస్ విద్యార్థిని పులి లోకితకు ప్రతిభా పురస్కారం లభించింది. సోమవారం రాయచోటిలో జరిగిన ప్రతిభా పురస్కార వేడుకల్లో కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతులమీదుగా ప్రతిభా పురస్కారానికి అందుకుంది. పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల నుంచి లోకిత 571 మార్కులు సాధించి మండల మొదటి స్థానంలో నిలిచింది. పులి లోకితకు ప్రతిభా పురస్కారం లభించడం పట్ల పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు. **రాజంపేట అర్బన్ :** రాజంపేట చెందిన యాకసిరి నవశ్రీ కలెక్టర్ శ్రీధర్ చావకూరి చేతుల మీదుగా షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాన్ని అందుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రంలో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో రాజంపేటలో రాజు విద్యాసంస్థలులో 10వ తరగతి చదివి ఉత్తమ మార్కులు సాధించిన పట్టణానికి చెందిన రాజంపేట అర్బన్ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్ పనిచేస్తున్న యాకసిరి హరినాథ్, వై.వెంకటలక్ష్మి ప్రథమ పుత్రిక గిరిజన విద్యార్థిని విభాగంలో కలెక్టర్ నుంచి షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాన్ని అందుకుంది. రాజు విద్యాసంస్థలు ఉపాధ్యాయులు బాలగంగాధర్ మాట్లాడుతూ తమ విద్యార్థిని ప్రతిభ పురస్కారం అందుకోవడం తమకెంతో గర్వకారణమన్నారు. **నందలూరు:** మండలంలోని మహాత్మ జ్యోతి భా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థిని అయినటువంటి వెంకట శైలజ పదవ తరగతి పరీక్షలో 579 మార్కులు సాధించి సోమవారం రాయచోటిలో కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో షైనింగ్ స్టార్స్ 2025 అవార్డును అందుకున్నది. ఈ అవార్డు తమ విద్యార్థిని అందుకోవటం చాలా గర్వంగా ఉందని తమ పాఠశాల విద్యార్థుల నాణ్యమైన విద్యను అందించుటకు కృషి చేస్తున్నటువంటి ఉపాధ్యాయ బృందానికి ప్రిన్సిపల్ నాగేశ్వరి అభినందనలు తెలిపారు.

పీలేరు: పీలేరుకు చెందిన బి.హృందా హాసిని కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రభుత్వం ఎస్-ఎస్‌సి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు. పీలేరు పట్టణానికి చెందిన శ్రీదుర్గా గ్యాస్ ఏజెన్సీ అధినేత బి. అమరేంద్ర నాయక్, బి. నాగమణి భాయి ద్వితీయ కుమార్తె బి. హృందా హాసిని పురస్కారం కైవసం చేసుకున్నారు. ఆమె పీలేరులో 2024-25 విద్యా సంవత్సరంలో పీలేరు శ్రీ భువన విద్యాలయంలో 10వ తరగతి చదివి 576/600 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శ్రీ భువన విద్యాలయం కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపల్ గుణలక్ష్మి మాట్లాడుతూ తమ విద్యార్థిని ప్రతిభ పురస్కారం అందుకోవడం తమకెంతో గర్వకారణమని అన్నారు.

పీలేరు : కలెక్టర్ నుంచి ప్రతిభ పురస్కారాన్ని అందుకుంటున్న హృందా హాసిని

IN THE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE :: PILER

I.A. No. 50 OF 2019
A.S. No. 13 OF 2019

Kambham Bhaskar Reddy and another. ...Petitioner/Appellant

Vs

B. Hasini and others. ...Respondent

To,
Smt. B. Hasini, W/o Thimma Reddy, D/o B. Satyanarayana Reddy, R/o Hebbal, Bangalore village, post and Mandal.

NOTICE

Please take notice that the petitioners filed the above I.A No 50 of 2019 for the grant of Stay of the operation of preliminary Decree and judgement passed in O.S. No 190/2009 on the file of Junior Civil Judges Court, Vayalpad and the Hon'ble Court was pleased to order notice to you, to appear before this Honble Court on19-06-2025 at 10-30 A.M through the Counsel or in person and file your objections if any, failing which the petition will be decided ex-parte.

//By Order of the Court//

M. CHANDRA KUMAR REDDY B.Com.,L.L.B.,
Advocate for the petitioner/appellant

బాలతిమ్మయ్యగారిపల్లెలో విషాదం

- నీటి సంపులో పడి కవలలు మృతి

ప్రజాశక్తి- చక్రాయపేట

మృతి చెందిన రామ, లక్ష్మణులు

మండల పరిధిలోని బాలతిమ్మయ్యగారి పల్లెలో ఆదివారం రాత్రి విషాదం చోటు చేసుకుంది. రామ, లక్ష్మణులు,(10) అనే ఇద్దరు కవల పిల్లలు నీటి సంపులో పడి మృతి చెందారు. వివరాలు.. రామ లక్ష్మణులు ఖాజీపేట మండలం నాగసాని పల్లికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. చిన్నారుల తండ్రి మృతి చెందడంతో తల్లి మరొకరితో వెళ్లిపోయింది. అప్పటి నుంచి పిల్లల ఆలనా పాలనా మేనమామ కొండయ్య చూసు కునేవారు. కొండయ్య చక్రా యపేట మండలం బాల తిమ్మయ్య గారిపల్లెలో భాస్కర్ అనే వ్యక్తి మామిడి, నిమ్మతోటల వద్ద కాపలాదారుడిగా పనిచేస్తూ పిల్లల ఆలనా పాలనా చూసుకునేవారు. తోట యజమాని భాస్కర్ ఆదివారం పిల్లల గురించి ఆరాతీశారు. మేనమామ కొండయ్య ఆడుకుంటూ ఉంటారని చెప్పారు. సాయంత్రమైనా పిల్లలు ఇంటికి తిరిగి రాకపోవడంతో వెతకడం ప్రారంభించారు. మామిడితోట సమీపంలో ఉన్న నీటి సంపు వద్దక వెళ్లి చూడగా పిల్లలు విగత జీవులుగా పడి ఉన్నారు. తల్లిదండ్రులు లేకపోవడంతో పిల్లల మృతదేహాలను మేనమామ తన సొంత గ్రామమైన ఖాజీపేట మండలం నాగసానిపల్లెకు తీసుకెళ్లారు. సామాజిక మాధ్యమాల ద్వారా పోలీసులకు సమాచారం అందడంతో వారి ఆదేశాల మేరకు పోస్టుమార్ట నిమిత్తం ఇద్దరి మృతదేహాలను తిరిగి వేంపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలిచారు. అక్కడ పోస్టుమార్టం చేయడానికి వైద్యులు అందుబాటులో లేకపోవడంతో కడప రిమ్స్‌కు తరలించినట్లు ఎస్ఐ జె చంద్రశేఖర్ తెలిపారు. పిల్లల మేనమామ బత్తల కొండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం వారి మేనమామ సొంత గ్రామం నాగసానిపల్లెకు తరలించారు.

మదనపల్లెలో మరో బాలుడు..

మృతి చెందిన జబీర్ కుమార్

మదనపల్లె అర్బన్ : సంపులో పడి ఐదేళ్ల బాలుడు మృతి చెందిన విషాదకర సంఘటన సోమవారం సాయంత్రం మదన పల్లెలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బీహార్ రాష్ట్రం, పాట్నాకు చెందిన సోహాదేవి తన భర్త బోలాసాయి వదిలేయడంతో రెండేళ్ల కిందట పొట్ట చేతపట్టుకుని తన ఐదేళ్ల కుమారుడు జబీర్ కుమార్‌తో బతుకుదెరువు కోసం మదనపల్లెకు వలస వచ్చింది. స్థానిక బాలాజీ కాలనీలో అద్దె ఇంట్లో నివాసముంటూ ఎస్టేట్ సమీపంలోని డీమార్ట్‌లో పనిచేసుకుంటూ జీవనం చేస్తోంది. ప్రతిరోజు పనికి వెళ్లే సోహాదేవి తన కుమారున్ని ఇంటి వద్దే వదిలి వెళ్ళేది. యధా ప్రకారం సోమవారం కుమారున్ని ఇంటి వద్ద వదిలి పనికి వెళ్ళింది. సాయంత్రం సమయంలో జబీర్ కుమార్ తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటూ స్థానికంగా ఉన్న మసీదు సమీపంలోని నీటిసంపులో పడిపోయాడు. స్థానికులు తల్లికి సమాచారం అందించారు. ఆమె పరుగు పరుగున వచ్చి స్థానికుల సాయంతో సంపులోంచి బిడ్డను వెలికితీసి వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మార్గమధ్యంలోనే బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. తల్లి కన్నీరు మున్నీరుగా విలపించింది. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలికి చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్

పేదలకు వరం సిఎం సహాయనిధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చిట్వేలి

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. సోమవారం మండలంలో తొమ్మిది పేద కుటుంబాలకు రూ.3,78,868 సిఎం సహాయనిధి చెక్కులను టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డిలో కలిసి అందజేశారు. తిరుమలశెట్టి చంగల్ రాయడుకు రూ.40 వేలు, సిఎం రాచపల్లి పంచాయతీ గ్రామం, కొండయ్యగారిపల్లికి చెందిన యాలకచర్ల బుజ్జమ్మకు రూ.25,541, ఆర్ఆర్ పురం తుంగా కొండయ్యకు రూ.70,266, కె.కందలవారిపల్లి మైలాపూరి పెంచలమ్మకు రూ.1,04,900, బాలాజీ నగర్ కె.కందులవారిపల్లి, ఎస్.కాజాబీకి రూ.40,014, సిగనమాల వీధి షేక్ ఉస్మాన్‌వలికి రూ.68,147, చిట్విల్ మాధురి చంద్రకళకు రూ.30 వేలు అందజేశారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ పేద కుటుంబాల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేలాది మంది ప్రజలకు చికిత్స కోసం అవసరమైన సహాయం అందుతోందన్నారు.న ఈ నిధి వల్ల బాధితులు తమ ఆరోగ్యాన్ని పునరుద్ధరించుకోవడమే కాక, భవిష్యత్తుపై నమ్మకంతో ముందుకు సాగేందుకు అవకాశం దొరుకుతోందని పేర్కొన్నారు. టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందించే ప్రభుత్వం ఇది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి సకాలంలో అండగా నిలిచే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ఈ విధమైన ఆర్థిక తోడ్పాటు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తోందన్నారు. కార్యక్రమంలో రాజకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు కూటమి నేతలు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

రైతులు వ్యవసాయంలో డ్రోన్లు ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఉపయోగించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ అన్నారు. ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని అప్పరాజూపేట, అనంతసముద్రం గ్రామాల్లో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం 12వ రోజు నిర్వహించారు. భారత నూనె గింజల పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మణి మురుగన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలతో రైతుల ప్రత్యక్ష సంభాషనలను, వారికి ఖరీఫ్ పంట కాలం ముందు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడానికి 700 జిల్లాలలో రెండు వేల కంటే ఎక్కువ శాస్త్రీయ బృందాల భాగస్వామ్యంతో నూతన సాంకేతిక, ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. నువ్వులు, పొద్దుతిరుగుడులో మేలైన రకాలు యాజమాన్య పద్ధతుల గురించి, సాగులో సాంకేతికత, డ్రోన్ల సాంకేతికత గురించి వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ వి.మాధురి మట్లాడుతూ ప్రధాన పంటల్లో జీవన ఎరువులు, జీవనియంత్రకాల వాడకంపై అవగాహన కల్పించారు. రైతులు విత్తనోత్పత్తి చేయడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చునని, ఆ దిశగా రైతులు అడుగు వేయాలని ప్రోత్సహించారు. కెవికె ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.మానస మాట్లాడుతూ మామిడి, అరటి, బొప్పాయి, చీనీ నిమ్మలలో ఎరువులు, చీడపీడల యొక్క సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల గురించి వివరించి, రైతు సంఘాలుగా ఏర్పడి లాభదాయక వ్యవసాయం వైపు సాగాలని కోరారు. మరియు తక్కువ పెట్టుబడితో నేలసమతుల్యతను కాపాడే విధంగా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని తెలియజేశారు. జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారి సుచిత్ర మాట్లాడుతూ అంతరపంటల యొక్క ఆవశ్యకత, పంట మార్పిడి, అధిక దిగుబడులను ఇచ్చే నూతన వంగడాల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, వారి సంస్థ వారు నిర్వహించే వివిధ శిక్షణా కార్యక్రమాలను గురించి ఈ కార్యక్రమంలో వివరించారు. సమావేశంలో ఆత్మ బిటిఎం సుబ్రమణ్యం, గ్రామీణ వ్యవసాయ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు ఉత్పత్తి దారుల సంఘం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.